APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 124 బుధవారం నవంబర్ 22- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## మత్స్యకార కుటుంబాలకు రూ. 161 కోట్ల

## ఆర్థిక సాయం విడుదల చేసిన సీఎం జగన్.

**-రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఓఎన్జీసీ ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలల సాయం.**

**-సీఎం క్యాంపు కార్యాలయంలో వర్చువల్ గా నిధులు విడుదల చేసిన సీఎం జగన్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 21: ఓఎన్జీసీ సంస్థ పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఓఎన్జీసీ ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.69,000, మొత్తం రూ.161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి వర్చువల్‌గా విడుదల చేశారు.

2

## ఏపీలో ఏ ప్రభుత్వ శాఖను టార్గెట్ చేయలేదు. -ఏసీబీ



3

## లోకేష్ ప్లాన్ మార్చారా..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 21:

ప్రస్తుతం ఏపీ రాజకీయాలు తెలుగుదేశం పార్టీ చుట్టూనే తిరుగుతున్నాయి. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జైలు పాలు అయిన తరువాత నుంచి ఆ పార్టీకి సంబంధించిన అన్నీ కార్యకలాపాలు హోల్డ్ లో పడ్డాయి.ముఖ్యంగా నారా లోకేశ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర తాత్కాలికంగా వాయిదా పడింది. యువగళం పాదయాత్ర కారణంగా టీడీపీకి మైలేజ్ పెరగడంతో పాటు రాజకీయాల్లో లోకేశ్ కూడా పరిణితి సాధించాడు. మరి అలాంటి పాదయాత్ర మళ్ళీ మొదలు పెట్టె అవకాశం ఉందా లేదా అనే సందేహాలు చాలమందిలో వ్యక్తమౌతువచ్చాయి.చంద్రబాబు జైల్లో ఉన్న టైమ్ లో యువగళం పాదయాత్రను నారా లోకేశ్ సతీమణి బ్రహ్మణి పునః ప్రారంభించే అవకాశం ఉందనే వార్తలు కూడా గట్టిగానే వినిపించాయి. కానీ అవేవీ జరగలేదు.ప్రస్తుతం అధినేత చంద్రబాబు బెయిల్ పై ఉండడంతో మళ్ళీ యువగళం పాదయాత్రను లోకేశ్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు టాక్. అయితే ఈసారి పాదయాత్రలో కొద్దిగా మార్పులు చేసే అవకాశం ఉందట. సాధారణంగా ఈ పాదయాత్ర షెడ్యూల్ ప్రకారం శ్రీకాకులం జిల్లా ఇచ్చాపురం వరకు కొనసాగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో




పాదయాత్రను విశాఖలోనే ముగించే ఆలోచనలో ఉన్నారట లోకేష్. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు పాదయాత్ర కూడా విశాఖలోనే ముగియడంతో తాను కూడా విశాఖలోనే పాదయాత్ర కు ముగింపు పలికితే మేలని లోకేష్ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తున్న సమాచారం. ఇక ఈసారి పాదయాత్రలో జనసేన నాయకులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. అలాగే ఈసారి పాదయాత్ర ప్రసంగాలలో ప్రధానంగా చంద్రబాబు అరెస్ట్ అంశాన్నే ప్రస్తావించే అవకాశం ఉంది. ఇక పాదయాత్రను వీలైనంతా త్వరగా ముగించి మరో కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్ళే ఆలోచనలో నారా లోకేశ్ ఉన్నారట మరి ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న టీడీపీకి నారా లోకేష్ పాదయాత్ర ఎంతవరకు సత్ఫలితాలను ఇస్తుందో చూడాలి.

## వరుస కేసులతో టిడిపిని ఇరకాటంలో పెట్టడమే

## వైసిపి వ్యూహామా..?






ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 21: వరుస కేసులతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు మొదలుకొని గల్లి స్థాయి నేతల వరకు వారిపై కేసులు పెట్టడమే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్ని రాజకీయంగా చేసే ధైర్యం లేదు. ప్రత్యర్థుల్ని ఎలిమేనేట్ చేయడం ద్వారా గెలవాలనుకుంటున్నారు. ప్రజల్లోకి వెల్లి వారి మద్దతు పొంది గెలిచే చాన్స్ లేదని ఆయనకు భయం పట్టుకుంది.పంచాయతీ ఎన్నికల దగ్గర నుంచి అదే తంతు. ఇప్పుడు అది పీక్స్ కు చేరుతుంది. ప్రతిపక్ష నేతలు ప్రజలు దగ్గరకు వెళ్లకుండా%ి౯%వ్యతిరేకుల ఓట్లు లేకుండా చూసుకుని ఎన్నికలు గెలిచేద్దామనుకుంటున్నారు.రెండు నెలల కిందట ఎటు చూసినా టీడీపీనే ఉండేది. రాజమండ్రిలో నిర్వహించిన మహానాడును సూపర్ సక్సెస్ చేసుకున్న టీడీపీ అక్కడే మినీ మేనిఫెస్టోను ప్రకటిచింది. ఆరు ప్రజాకర్షక హామీలను ఇచ్చి.. గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించింది. చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల ఆలస్యానికి వ్యతిరేకంగా యుద్ధ భేరీ అని.. భవిష్యత్ కు గ్యారంటీ అని పలు రకాల కార్యక్రమాలతో క్రమంగా ప్రజల్లోకి వెళు న్నారు. అదే సమయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ఓ విడత ప్రచారం చేశారు. పార్టీ నేతలకూ అసైన్ మెంట్ ఇచ్చారు. పార్టీ నేతలంతా ప్రజల్లోకి వెళ్తున్నారు. మరో వైపు నారా లోకేష్ పాదయాత్ర సాగుతోంది. కుప్పంలో ప్రారంభమైన యువగలం పాద యాత్ర.. ఓ చరిత్ర సృష్టించే దిశగా సాగుతు టిడిపి నాయకుల ఉత్సాహం నింపుతూ ఎన్నికలకు సిద్ధం చేస్తూ, పాదయాత్ర సాగుతూ2500 కిలోమీటర్లను అధిగమించి ఉత్సాహంతో సాగుతున్నది. ఇలా టీడీపీ పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్తున్న సమయంలో రాజకీయ పర్యటనలో ఉన్న సమయంలోనే చంద్రబాబును నంద్యాలలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అప్పటికి ఎఫ్ఐఆర్‌లో కూడా ఆయన పేరు లేదు. వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ చిన్న సాక్ష్యం లేకపోయినా ఆయనను52రోజుల పాటు రిమాండ్ లో ఉంచారు. అనంతరం అనారోగ్య కారణాలతో కండిషన్ బెయిలు ఇచ్చారు. ఇటీవలే హైకోర్టు రెగ్యులర్ బిల్లును మంజూరు చేసింది. ఇదే అదునుగా వరుసగా ఆరు కేసులు నమోదు చేశారు. సుప్రీంకోర్టులో 17ఏ కేసు తీర్పు రావడంలేదు. మరో వైపు టీడీపీ ఇంచార్జుల్ని వరుసగా అరెస్టులు చేస్తున్నారు. టిడిపి నాయకులను టార్గెట్ చేస్తూ ఏ చిన్న వివాదం జరిగినా హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. సంగం డెయిరీలో ఎక్కడో గొడవ జరిగింది. ధూళిపాళ్ల నరేంద్రపై హత్యాయత్నం కేసు పెట్టారు. కడపలో ఇద్దరు ఇంచార్జుల్ని అరెస్టు చేశారు. ఇదే అదునుగా భావించిన సీఎం జగన్ తమ పార్టీ నేతల్ని అనేక రకాల కార్యక్రమాలతో ప్రజల వద్దకు పంపుతున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత టీడీపీ ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలు బ్రేక్ పడటంతో ఇది అదునుగా భావించిన వైసీపీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఒకవైపు జగనన్న ఆరోగ్య సురక్ష, మరోవైపు బస్సు యాత్రలు.. ఇంకోవైపు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను ప్రకటించి అమలు చేస్తోంది. ఇటు వైసీపీ నాయకులు అటు అధికారులతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తోంది. మరో వైపు సీఎం జగన్ వివిధ అబివృద్ధి పనుల పేరుతో నియోజకవర్గాల పర్యటనలకు వెళ్తున్నారు. ఇది ఘోరమైన రాజకీయమని.. అధికారం ఉంది కదా అని ప్రత్యర్థుల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి వారందర్నీ జైలుకు పంపి తాను ఎన్నికలకు వెళ్లాలనుకోవడం ఏమిటనిప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రజల స్పందన ఏమిటో.. వైసీపీ నేతలకు అర్థమవుతూనే ఉంది. కానీ వారి ధైర్యం వేరే%ి౯%దానికి ప్రజాస్వామ్యంతో సంబంధం లేదు. పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అంతా గమనిస్తున్నారని విషయాన్ని పార్టీలు మర్చిపోతున్నాయి. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూద్దాం.

## ఏపీ బీజేపీలో ఆ నేతలు ఎందుకు

## సైలెంటయ్యారు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 21: ఏపీలో బిజెపి పరిస్థితి ఏమిటనది ఎటు అర్థం కాకుండా ఉంది. ఇటీవల ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన దగ్గుపాటి పురంధేశ్వరి దూకుడు ప్రదర్శిస్తున్నారు.ముఖ్యంగా అధికార పార్టీ వైసీపీని టార్గెట్ చేసుకుని అనేక విమర్శలు చేస్తూ ఇరుకుని పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన నిధుల విషయంపైన ఏపీ ప్రభుత్వం చేస్తున్న అప్పుల పైన పురందరేశ్వరి విమర్శలు, ఫిర్యాదులు చేస్తూ వైసిపి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతున్నారు. దీంతో వైసిపి కూడా రంగంలోకి దిగి పురందరేశ్వరుని టార్గెట్ చేసుకుంది. వ్యక్తిగత విమర్శలు మొదలుపెట్టింది .టిడిపికి మేలు చేసే విధంగా పురందరేశ్వరి వ్యవహరిస్తున్నారని, బావ కళ్ళలో ఆనందం చూసేందుకు పురందరేశ్వరి వైసీపీని మాత్రమే టార్గెట్ చేసుకుని విమర్శలు చేస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది. తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తుండడం పై పురందరేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వైసిపి నాయకులను మరింతగా టార్గెట్ చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా, ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం , ఆ పార్టీలోనే కీలక నేతలుగా ఉన్నవారు పూర్తిగా సైలెంట్ అవ్వడం వంటి వ్యవహారాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మొదటి నుంచి బిజెపిలో



గ్రూపు రాజకీయాలు కొత్తేమీ కాదు.. గతంలో ఏపీ బిజెపి అధ్యక్షుడిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణకు చాలామంది నేతలు సహాయ నిరాకరణ చేసేవారు . అసలు కాంగ్రెస్ లో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తికి ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు ఎలా అప్పగించారు అంటూ బహిరంగంగానే ఫైర్ అయ్యేవారు. ఇక ఆయన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సోము వీర్రాజు ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి వచ్చినవారే . ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోను ఏపీ బీజేపీ రెండు వర్గాలుగా ఉండేది. చాలామంది నేతలు సోమ వీర్రాజుకు సహాయ నిరాకరణ చేసేవారు . ఇక ఆయన తర్వాత బాధ్యతలు స్వీకరించిన పురందరేశ్వరి విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పురందరేసరికి మద్దతుగా నిలబడుతూ ఆమెపై పార్టీ పరంగాను, వ్యక్తిగతంగాను చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే విషయంలో పార్టీ నాయకులు ఎవరు అంతగా స్పందించడం లేదు. బిజెపి కీలక నేతలుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, విష్ణు కుమార్ రాజు, సత్య కుమార్ , సోము వీర్రాజు ఇలా చాలామంది నేతలే సైలెంట్ అయిపోవడం తో అసలు ఏపీ బీజేపీలో ఏం జరుగుతోంది అనే చర్చ తెరపైకి వచ్చింది.

# మత్స్యకార కుటుంబాలకు రూ. 161 కోట్ల ఆర్థిక సాయం విడుదల చేసిన సీఎం జగన్.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నామని, వర్షాల కారణంగా అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నట్లు వివరించారు. మనం ఇవ్వాలనుకున్న, చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికీ సాయం చేసేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. వాయిదా వేసిన తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామని వివరించారు.

మత్స్యకార కుటుంబాలకు సాయం అందించడం కోసం ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7 వేల 50 మంది, మొత్తంగా 23,458 మంది ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నట్లు వివరించారు. నెలకు రూ.11,500 చొప్పున చెల్లించే ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడి, వారితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. మత్స్యకారుల తరపున ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశల్లో రూ. 323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించిన్నట్లు వివరించారు. ఈ రోజు 4వ విడతగా ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు 6 నెలలకు సంబంధించి రూ.161 కోట్లు పరిహారాన్ని నేరుగా ఆయా కుటుంబాల ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

నాలుగో విడతలో ఇవాళ మనం ఇస్తున్న రూ.161 కోట్లు కలుపుకుంటే మొత్తంగా రూ.485 కోట్లు పరిహారంగా 23,458 కుటుంబాలకు ఇచ్చిన్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ఇంతకుముందు 2012లో కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో జీఎస్పీసీ అప్పట్లో ఇదే రకమైన కార్యక్రమం చేయడం వలన 16,554 మంది మత్స్యకార కుటుంబాలకు నష్టం జరిగింది. రూ.78 కోట్లు ఇవ్వాల్సి ఉంటే.. అప్పటి నుంచి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు కూడా ఇవ్వని పరిస్థితి ఉండేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లు పరిపాలన చేసినా కూడా కనీసం ఇది ఇప్పించాలి, మత్స్యకార కుటుంబాలకు తోడుగా ఉండాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు.

ఈ డబ్బులు పడకపోతే ఆ మత్స్యకార కుటుంబాలు ఏ రకంగా బ్రతకగలుగుతాయి? వాళ్లకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించాలన్న ఆలోచన గతంలో జరగలేదన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మనసు పెట్టి వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఫస్ట్ మనం ప్రభుత్వం తరపు నుంచి ఇచ్చేసి.. తర్వాత కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ డబ్బును వెనక్కు ఇప్పించుకున్నట్లు సీఎం జగన్ వివరించారు. ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుంది. ఎక్కడైతే మంచి చేయాలనే తపన ఉంటుందో అక్కడ దేవుడి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. దానికి నిదర్శనమే జీఎస్పీసీ పరిహారం ఉదంతమన్నారు. ఇవాళ కూడా ఉభయగోదావరి జిల్లాల్లో 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు మంచి చేసే కార్యక్రమాన్ని కూడా క్రమం తప్పకుండా, ప్రతి సంవత్సరం వచ్చేటట్టుగా అడుగులు వేస్తూ.. నాలుగోదఫా రూ.161 కోట్లు ఇప్పిస్తూ... మొత్తంగా రూ.485 కోట్లు ఇప్పించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ఇవాళ మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎంతగా ప్రభుత్వం స్పందిస్తూ అడుగులు ముందుకు వేస్తోందన్నది చెప్పడానికి.. నిన్న విశాఖపట్నంలో జరిగిన ఘటనే ఉదాహరణ అని సీఎం జగన్ అన్నారు. 40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే వెంటనే వాళ్లని ఆదుకోవాలని తపన, తాపత్రయం పడ్డామని వాటికి ఇన్సూరెన్స్ ఉందా ? లేదా ? అని విచారణ చేసి ఇన్సూరెన్స్ లేదని తెలిసిన వెంటనే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ మత్స్యకార కుటుంబాలకు నష్టం జరగకూడదని.. వాళ్లకు మేలు చేయాలని, ప్రతి బోటు విలువ లెక్కగట్టి ఆ బోటుకు సంబంధించి 80 శాతం ప్రభుత్వమే ఇచ్చేట్టుగా వెంటనే ఆదేశాలు జారీ చేశామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఆ చెక్కులు ఈరోజే పంపిణీ చేయాలని మంత్రులు, అధికారులను ఆదేశించామన్నారు. ప్రతి విషయంలో మనసుపెట్టి అన్ని రకాలుగా మత్స్యకారులకు మన ప్రభుత్వం తోడుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహకరించిన, తోడుగా ఉన్న ఓఎన్జీసీ అధికారులందరికీ మనస్ఫూర్తిగా నా తరపున, ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సీఎం జగన్ వర్చువల్ సమావేశంలో తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 21:

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు. వై ఆశీర్వాదం ఏ బెనహర్ వారు మాట్లాడుతూ సుండి పెంట గ్రామంలో భూకబ్జాలు జరుగుతున్నాయని అక్రమ నిర్మాణాలు ఆపాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చిన మేరకు కొంతమంది కూలి పని చేసుకుని రూపాయి సంపాదించుకొని ఉన్న పూరి గుడిసెలు పడేసుకొని అప్పులు చేసుకొని గత 40 ఏళ్లుగా శ్రీశైలం ప్రాజెక్టులో ఎటువంటి ఇల్లు లేని వారు కొత్తగా నిర్మాణం చేసుకున్న వారి ఇళ్ళను గాను ఆపటం బాధాకరం. ఉన్న ఇంటిని పడేసుకొని సగం మధ్యన నిర్మాణమై ఆగిపోవడంతో దిక్కు తెలియని పరిస్థితిలో కొంతమంది పేద మధ్య తరగతి కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని. ఇలాంటి పేదవారి పట్ల స్థానిక మండల రెవెన్యూ గ్రామపంచాయతీ వారి ద్వారా సమగ్ర విచారణ జరిపించి నిరుపేదలు వారు ఉన్న ఇండ్లను పడేసుకొని నిర్మాణం చేసుకుంటున్న వారికి అధికారులు విచారణ చేసి అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని ఉన్నతాధికారులనువిజ్ఞప్తి

భవన నిర్మాణ కార్మికులు సుండి పెంట గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు వేయి కుటుంబాలకు పైగా కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని ఉన్న పలం గా సుండుపెంటలో నిర్మాణాలు ఆగిపోవడం వల్ల చేతిలో పని లేక వారి కుటుంబాల వారు. ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన ధరల నేపథ్యంలో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉందని భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలని జిల్లా కలెక్టర్ వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆగిపోయిన పనులు పున్నర్దించాలని వారికి ఉపాధి కల్పించాలని ఐఎఫ్టియు జిల్లా కలెక్టర్ని నియోజవర్గ ఎమ్మెల్యే ని ఉన్నత అధికారులను కోరడమైనది.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు వై శీను పి మల్లికార్జున ఆటో మొబైల్



వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి ఈ బెనహర్ ఎస్ కే వలీ నాగ మల్లికార్జున వెంకటేశ్వర్లు బాబు నాగూర్ వలి. తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం సుగాలిమెట్ట తండాలో ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన.

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 21:



నియోజకవర్గంలోని సుగాలి తండాలో ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు, ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ ని బంజారా మహిళలు సంస్కృతి సంప్రదాయాలతో డాన్సులతో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం సుగాలి మెట్ట తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి లేవనెత్తారు. మౌలిక సదుపాయాలు, విద్యుత్ స్తంభాలు లేక ఎన్నో ఇక్కట్లు పడుతున్నామని చైర్మన్ తో చెప్పి వాపోయారు. అదేవిధంగా ఎన్నో ఏళ్ల నుండి నిర్మాణం ఆగిపోయిన అంగన్వాడి పాఠశాల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్టీ కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులు మండల అధికారులను ఆదేశించారు. వీధిలైట్లు విద్యుత్ స్తంభాలు వారం రోజుల్లోగా ఏర్పాటు చేసి తండావాసులకు న్యాయం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. స్మశాన వాటికకు వెంటనే రెండు ఎకరాల భూమి స్థలం కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేయాలని తాసిల్దార్ కు ఆదేశించారు. ముఖాముఖి కార్యక్రమంలో సమస్యలపై చర్చించారు. అనంతరం తండాలో ఎదుర్కొంటున్న సమస్యల వినతి పత్రాలను చైర్మన్ స్వీకరించారు. ఆయన వెంట జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జి శంకర్ నాయక్, జిపిఎస్ రాయలసీమ జిల్లాలు ఇన్చార్జి రవీంద్ర నాయక్, గిరిజన సంఘం నాయకుడు తిరుపాల్ నాయక్, సుగాలి మెట్ట సర్పంచ్ చంద్ర నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉషనయ్య ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్ కేజీ నాయక్, గురుకుల రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ వాలంటరీ రవి నాయక్ మరియు తండావాసులు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో పరిశోధన పత్రాల ప్రచురణ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ముగింపు కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 21: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గత మూడు రోజులుగా అధ్యాపక బృందానికి పరిశోధన పత్రాల ప్రచురణలో మెలకువలు అనే అంశము మీద ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈరోజు కార్యక్రమము ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె ఎస్ గుప్తా మాట్లాడుతూ... అధ్యాపకులు ఒక పరిశోధన పత్రాన్ని ఏ విధంగా రాయాలి దానికి సంబంధించినటువంటి డేటా ఏవిధంగా సమకూర్చుకోవాలి అనే విషయాలపై అవగాహన సాధించాలని అప్పుడే ఒక పరిశోధన పత్రము సృజనాత్మకంగానూ విశ్లేషణాత్మకంగాను మరియు గుణాత్మకంగానూ తయారు చేయవచ్చని తెలియజేశారు అంతేకాక అధ్యాపకుడు ఎంచుకునే అంశము అతని యొక్క ఆసక్తిని తెలియజేస్తుందని అప్పుడే అధ్యాపకుడు అతని యొక్క పరిశోధనా పత్రాన్ని సమగ్రంగా రాయగలనని తెలియజేశారు రానున్న కాలంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉండదలుచుకున్నటువంటి వారు తప్పక పరిశోధనల వైపు దృష్టి సారించాలని అదేవిధంగా పరిశోధన పత్రాలను సమర్పించే స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలను ఎల్లప్పుడూ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో పాటు అధ్యాపకుల వృద్ధిని కోరుకునేటువంటి కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీ రామకృష్ణారెడ్డి అభినందనీయులని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె బి వి సుబ్బయ్య గారు మాట్లాడుతూ, మూడు రోజులపాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాల్లో అధ్యాపకులు ఎన్నో విశ్లేషణాత్మక విషయాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత వారి పరిశోధన పత్రాల ప్రచురణ విషయంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ, ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఒక అధ్యాపకునిగా పరిశోధన పత్రాల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు వహించాలి ఎటువంటి మెలకువలతో ముందుకు సాగాలి మరియు ఒక పరిశోధనా పత్ర ప్రచురణ విషయంలో ఎటువంటి విషయాలపై పట్టు సాధించాలి మరియు వాటికి



సంబంధించినటువంటి సమగ్ర డేటాను ఏ విధంగా సమకూర్చుకోవాలి మరియు దానికి సంబంధించినటువంటి విశ్లేషణాత్మక వివరణ మరియు గుణాత్మక వివరణలను ఏ విధంగా పొందుపోర్చుకోవాలో చాలా చక్కగా తెలియజేశారని అందుకుగాను ప్రొఫెసర్ కెఎస్ గుప్తాకి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ప్రొఫెసర్ కెఎస్ గుప్తా గారికి కళాశాల సాంప్రదాయం ప్రకారము కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు

# ఘనంగా సిద్ధం శివరాం జన్మదిన వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 21:



నంద్యాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సిద్ధం శివరం జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నంద్యాల పట్టణంలోని బలిజ సంఘీయులు, ఇతర ఆత్మీయులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు ఆ భగవంతుడు ఆశీస్సులతో కలగాలని ఆయనను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు , స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధులు ,న్యాయవాదులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# గోరుకల్లులో"గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని.

పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గోరుకళ్ళు గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిగ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో...గ్రామ మరియు మండలంలోని ప్రజాప్రతినిధులు (జడ్పీటీసీలు, ఎంపీపీ, సర్పంచులు, ఎంపిటిసిలు)వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటిరీలు, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటనాయనపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఆపాలి.సీపీఐ

ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 21:


డోన్ మండలం ప్రధాన రహదారి అయిన గోవర్ధనగిరి రోడ్డు వెంకట్ నాయన పల్లి రైల్వే క్రాస్ దగ్గర రైల్వే గేటు ఉన్నది ఆ రైల్వే గేట్ ఇన్ తొలగించి రైల్వే అధికారులు అండర్ ప్రాసెస్ రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభించారు దీనివల్ల దాదాపు 15 గ్రామాల ప్రజలు పూర్తి ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. అందుకోసం రైల్వే ఉన్నత శాఖ అధికారులు యధావిధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అండర్ ప్లస్ బ్రిడ్జిని రద్దు చేయాలని సిపిఐ బృందం అక్కడ జరుగుతున్నటువంటి పనుల దగ్గర పరిశీలన చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కలచట్ల రాధాకృష్ణ సిపిఐ మండల కార్యదర్శియస్. పులి శేఖర్ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు కాముగానికుంట్ల ఎంపీటీసీ మెంబర్ చల్లా. పార్వతమ్మ, తిమ్మాపురం గ్రామ ఉపసర్పంచ్ వంజలక్ష్మీదేవి సిపిఐ శాఖ కార్యదర్శి సురేషు కమగాని కుంట్ల గ్రామశాఖ కార్యదర్శి తిమ్మయ్య, వెంకట్ నాయన పల్లి గ్రామ ప్రజలతో కలిసి పరిశీలన చేశారు.



# స్టాంప్ వెండర్స్ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలి.

## -ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి .

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 21:





రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన జీవో వలన దస్తావేజుల వారు స్టాంపు వండర్స్ వారు రోడ్డుపై నిరుద్యోగులుగా మారవలసి పరిస్థితి ఉన్నది అలాగే రిజిస్ట్రేషన్లు సచివాలయ ఉద్యోగులకు అప్పజెప్పడం వలన రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ కాకుండా ఉన్న ఉద్యోగాలకు పని లేక నిరుద్యోగం అక్కడ కూడా పెరుగుతున్నది. మరొకవైపు ప్రజలకు కూడా ఈ విధానవల్ల చాలా నష్టం జరుగును ఎందుకంటే ప్రభుత్వం జీవో వల్ల రిజిస్ట్రేషన్ శాఖలో తమ ఆస్తి రిజిస్టర్ అయిన తర్వాత రిజిస్ట్రేషన్ పత్రాలు మనకు ఇవ్వకుండా చేయడం వల్ల మన పేర్లతో ఉన్న రిజిస్ట్రేషన్ ఫోటోలు మార్చి ఎవరైనా రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉన్నది కావున ఈ ధాన్యాల వల్ల ప్రజలకు నష్టదాయకము దస్తావేజుల వారు రిజిస్ట్రేషన్ శాఖ వారు ఉన్న నిరుద్యోగానికి అదనంగా నిరుద్యోగులుగా చేరి నిరుద్యోగ పరిష్కారం దొరక్క కుటుంబం వారు జీవించడం కష్టమవుతున్నది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలిగా డిమాండ్ చేస్తూ, వారు చేస్తున్న పెను డౌన్ సమ్మెకు వారి శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలియజేశారు.

# తూ తూ మంత్రంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### . -టిడిపి బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు వెంకటేష్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 21:
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం తూ తూ మంత్రంగ చేపట్టి నిరక్షరాస్యులైన మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అయన పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంలో పాల్గొన్న అయన తెలిపారు.
అనంతరం అయన మాట్లాడుతు దాదాపు వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులైన సంప్రదాయ మత్స్యకారులైన బెస్తల సంక్షేమము గాలికొదిలేసి ఇన్ల్యాండ్ మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రావాల్సిన మత్స్యకార భరోసా రాయలసీమ ఇవ్వలేదని, ఇంత వరకు మోపేడ్ వాహనాలు కాని, వలలు కాని, మొబైల్ వాహనాలు కాని, ఐస్ ప్లాంట్లు కాని, రవాణా చేసే ఐసో లేషన్ వాహనాలు కాని మంజూరు చేయలేదని.. గతంలో టిడిపి ఇచ్చిన 50 సంవత్సరలకే పింఛన్ వివిధ ఆంక్షలు పెట్టి దాదాపు డెబ్బయ్ శాతం తీసివేశారాని సంప్రదాయ మత్స్యకారులు జలవనరులపై పేటెంట్ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే 217 జిఓ తెచ్చి జలవనరులను మధ్యదళారులకు అప్పొజెప్పే ప్రయత్నం ఈ వైసిపి ప్రభుత్వం వారి నోటికాడ కూడు లగేస్తునదని సంప్రదాయ మత్స్యకారులను జలజనులుగ ఎస్ టి ల్లో (ఫ్ )క్యాటగిరి కేటాస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు అతి గతి లేదన్నారు. గతంలో టిడిపి హయాంలో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవంను పెద్ద ఎత్తున హాళ్ళలో నిర్వహించి జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరయ్యేవరని కాని నేడు జిల్లా కలెక్టర్ కన్ఫరెన్స్ హాళ్ళలో తూ తూ మంత్రాంగ నిర్వహించి బెస్తలను ఉద్దారించమని గొప్పలు చెబుతుందని దాదాపు 15 లక్షలు జనాభా కల్గిన బెస్తలకు వైసిపి పార్టీ పదవుల్లో గాని రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లో కాని ఎమ్మెల్సీ ఎమ్మెల్యే లాంటి ఒక్క పదవి కేటాయించలేదని.. కర్నూలులో మత్స్యకార మోడరన్ చేపల మార్కెట్ భూమి పూజ చేయటానికి వచ్చిన అప్పటి మత్స్య శాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణ ఎందుకు భూమి పూజ చేయలేదని అయన ప్రశ్నించారు. ఇంత వరకు మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు ఎందుకు కర్నూలు జిల్లాలో అడుగు పెట్టలేదన్నారు. వారికి జిల్లాలో పర్యటన చేసే దమ్ము లేదన్నారు... ఈ వైసిపి ప్రభుత్వం బెస్తలకు చారిత్రాత్మక అన్యాయం చేసిందన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రంగన్న, గుర్రప్ప మహేష్ బెస్త సంఘము నాయకులు పాల్గొన్నారు.


### 50 కోట్లు విలువ చేసే భూమిపై కన్నేసిన

# అధికారపార్టీ అనుచరులు.

**-కోర్టులో వివాదం కొనసాగుతుండగా భూమి నీఆక్రమించే పనులు చేపట్టిన వైనం.**

**-అధికార పార్టీ నేత అండతో బెదిరింపులు.**

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు ప్రసాద్ రెడ్డి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 21: నంద్యాల నందమూరి నగర్ సమీపంలోని సర్వేనెంబర్ 256 బై 2 లో 9 ఎకరాల 10 సెంట్లు పొలం పై అధికార పార్టీకి చెందిన నేత అనుచరుడు కన్నేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు 50 కోట్లు విలువచేసే ఆ పొలాన్ని కాజేయడానికి అధికార పార్టీ నేత అండతో అధికారుల సహాయంతో ఆనేత అనుచరులు పనులు చేపట్టడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నది. మంగళవారం నాడు బాధితుడు ప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. 256 బై టు లో ముగ్గురు భాగస్వాములు ఉన్నారని వారు ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ అన్నారు. అయితే నంద్యాల పట్టణం కు చెందిన నెరవాటి సత్యనారాయణ తనకు కూడా హక్కు ఉందని కుబేర ఎస్టేట్ ట్రేడర్స్ పేరుతో ఉన్న ఆ భూమి తనదేనని అక్రమంగా అధికార పార్టీ అనుచరులు పొలంలోకి ప్రవేశించినట్లు విమర్శించారు. 2019 వరకు బాధితులు పొలంలో ఉండగా అధికార పార్టీ అండతో అధికారులతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి బెదిరింపులకు గురి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ప్రసాద్ రెడ్డి కోర్టును ఆశ్రయించగా కోర్టులో వివాదం కొనసాగుతున్నది. దీనితోపాటు హైకోర్టులో కూడా కేసు వేసినట్లు బాధితుడు ఆరోపించాడు. అయితే స్థానిక వైసీపీ నాయకుడు ఆదిరెడ్డి మరియు ఇతర నాయకులు కలిసి దౌర్జన్యంగా పొలంలో దిగి పనులు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ భూమి కన్వర్షన్ కాకముందే ఇంటి నెంబర్లు కేటాయించి లేఅవుట్ వేసినట్లు ప్లాట్లు నిర్ణయించి, నెరవాటి సత్యనారాయణ తన బంధువుల పేరు మీద మిత్రుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ భూమి కన్వర్షన్ కాకముందు లే అవుట్లు వేసి ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేయిస్తారని ప్రశ్నించారు? టిడిపి కి చెందిన వాళ్ళం కావడంతో వైసిపి నాయకులు కక్షపూరితంగా తమ పొలాన్ని ఆక్రమిస్తున్నారని విమర్శించారు. తమకు సంబంధించిన డాక్యుమెంట్స్ లను చూపించారు. ఏవి సుబ్బారెడ్డి స్పందిస్తూ కోర్టు వివాదంలో ఉండగా పొలంలో ప్రవేశించడం చట్ట వ్యతిరేకమని తమ కార్యకర్తలను కాపాడుకుంటామని న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# మత్స్య కార్మికులకు ప్రభుత్వ ఆర్థిక భరోసా.



**-ఫిష్ ఆంధ్ర యూనిట్ల పంపిణీ.**

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 21:
మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఓఎన్జిసి కార్యకలపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు నాలుగవ విడత ఆర్థిక సాయంగా రూ.161.86 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏపి బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.చంద్ర శేఖర్, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు రాఘవ రెడ్డి, మత్స్య శాఖా సహాయ సంచాలకులు సంధ్యారాణి, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా వుంటూ అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు టివిఎస్ ఎక్సేల్ బండ్లు, ఫిష్ ఆంధ్ర యూనిట్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాది, భద్రతకు భరోసా నివ్వడమే కాకుండా మత్స్య రంగంలో ఎదుర్కొటున్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నందు పి.ఏం.ఏం.ఎస్.వై పథకం ద్వారా సబ్సిడీ కింద 8.75 లక్షల విలువ గల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మత్స్యశాఖ క్రింద వివిధ పథకాల ద్వారా 60 శాతం సబ్సిడీతో అర్హులైన 15 మందిలబ్ధిదారులకు 75 వేల యూనిట్ విలువ గల టివిఎస్ ఎక్సేల్ బైక్ తాళాలు అందచేశారు. అలాగే 50 లక్షల యూనిట్ గల ఫిష్ ఆంధ్ర వాల్యూ ఆడెడ్ యూనిట్ క్రింద 20 లక్షల సబ్సిడీ మంజూరు చేస్తూ బి.రామలక్ష్మమ్మ లబ్ధిదారురాలికి ప్రొసీడింగ్ పత్రాలు కలెక్టర్ అందజేశారు. జిల్లాలోని ఒక రిజర్వాయర్, 4 చెరువులలో మొత్తం రూ.6,35,880 విలువ గల చేపపిల్లలని విడుదల చేయుటకు మత్స్యకార సంఘాలకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మత్స్య సహకార సంఘాల సభ్యులు, ఫిష్ ఆంధ్ర లబ్దిదారులు, మత్స్య అభివృద్ధి అధికారి పామన్న, వి.ఎఫ్.ఏ.లు, ఏం.పి.ఈ.ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఏ ప్రభుత్వ శాఖను టార్గెట్ చేయలేదు. ఏసీబీ

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 21
ఏపీలో ఏ ప్రభుత్వ శాఖను, ఏకార్యాలయాన్ని ఏసీబీ ప్రత్యేకంగా టార్గెట్ చేసుకోలేదని అవినీతి నిరోధక శాఖ స్పష్టం చేసింది. ఏపీ రెవిన్యూ సర్వీసెస్ సంఘం నేతల ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ వివరణ ఇచ్చింది.రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పనులు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ ఆస్తుల దోపిడీ వంటి వాటిలో అవినీతిని నిరోధించడానికి ఏసీబీ నిరంతరం కృషి చేస్తోందని ఏసీబీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.అవినీతిని నిరోధించడానికి ఏసీబీ చేస్తున్న నిరంతర ప్రక్రియలో భాగంగా 14400 టోల్‌ఫ్రీ నంబరుతో పాటు మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మొబైల్ నంబరుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు ఏసీబీ ప్రకటించింది.అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి నేరుగా వచ్చే ఫిర్యాదులు, 14400 టోల్ ఫ్రీ నంబర్, యాప్‌కు వచ్చే ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఫిర్యాదులో పేర్కొన్న అధికారి క్షేత్ర స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. అవినీతి నిరోధక శాఖ ఉద్దేశ పూర్వకంగా ఏ ప్రభుత్వ శాఖ మీద, ఉద్యోగులపై ఏక పక్ష చర్యలు తీసుకోవడం లేదని ఏసీబీ స్పష్టం చేసింది.గత ఆదివారం తిరుపతిలో జరిగిన రెవిన్యూ ఉద్యోగుల సమావేశంలో ఏసీబీపై ఉద్యోగ సంఘాల నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. రెవిన్యూ శాఖను ఏసీబీ పరిధి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా రెవిన్యూ శాఖను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపణలు గుప్పించడంతో కలకలం రేగింది. తమకు నెలల తరబడి జీతాలు అందడం లేదని, తాము కూడా కుటుంబాలను పోషించుకోవాలని , రెవిన్యూ కార్యాలయాలల్లో మాత్రమే ఏసిబి సోదాలు చేస్తోందని ఆరోపించారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ ఖర్చులు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. ఉద్యోగులకు శిక్షణ లేకుండా మెరుగైన పనితీరు ప్రదర్శించడం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.

## నీలం మధు ముదిరాజ్ కు ఘన స్వాగతం పలికిన క్యాసరం గ్రామ ప్రజలు

(పటాన్ చేరు నియోజకవర్గ బీఎస్పి పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో భాగంగా క్యాసరం గ్రామం కు వచ్చిన సందర్భంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారుఈ సందర్భం గా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలలో ప్రధానంగా పిల్లలకి హైస్కూల్ లేదు అని అలాగే బస్ సౌకర్యం కూడా కావాలని అడిగారని గెలిచిన వెంటనే అన్ని పరిష్కరించి ఎల్లపుడు మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు గెలిచిన వెంటనే అన్ని పరిష్కరిస్తా అని ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, నీలం మధు ముదిరాజ్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### - కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్

జహీరాబాద్,నవంబర్ 21 జహీరాబాద్ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమనిమాజీ మంత్రివర్యులు,కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం రోజు "వస్తున్నా.. మీ కోసం"కార్యక్రమంలో భాగంగా న్యాలకల్ మండలంలోని రెజింతల్,ఖలేల్‌పూర్, మిర్జాపూర్ బి.,మెటల్కుంట,బసంతపూర్,కలీబేమల్,గణేశ్ పూర్,మామిడ్గి,శేంషల్లాపూర్,వడ్డిగుంజోట్టి,రామతీర్థం,హద్నూర్,రుక్మాపూర్,ముంగి,టేకూర్ గ్రామాలలో డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...షుగర్ ఫ్యాక్టరీ నడవకుండా హరీష్ రావు కుట్ర చేస్తున్నారని అన్నారు.పిజి కళాశాల తీసివేసి కళాశాల భూములు అమ్ముకునేందుకు బిఆర్ఎస్ నాయకులు యత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పిజి కళాశాల ను కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం

(పెద్ద శంకరంపేట
నారాయణఖేడ్ పట్టణంలో నారాయణఖేడ్ బిజెపి అభ్యర్థి సంగాప్ప ను గెలిపించాలని కోరుతూ అభ్యర్థి సంగప్ప తోపాటు.. పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. ఖేడ్ టౌన్ అధ్యక్షులు పత్రి రామకృష్ణ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరిస్తూ ఈసారి బిజెపి అభ్యర్థి సంగప్ప ను గెలిపించాలని కోరారు.. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం .. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.. డబుల్ ఇంజన్ సర్కార్ తోని అభివృద్ధి సాధ్యమని బిజెపిని గెలిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో టేంకటిసర్పంచ్ గడ్డం సుధాకర్.. పేట మండల ఓబీసీ అధ్యక్షుడు బ%శీ%డల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## జిన్నారం మండలంలో కాట ప్రచారం

### -కాంగ్రెస్ లో చేరిన లక్ష్మిపతి గూడెం బీఆర్ఎస్ కార్యకర్తలు

### - చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన కాట

(పటాన్ చేరు
ప్రచారంలో భాగంగా మంగళవారం జిన్నారం మండలంలోని లక్ష్మిపతి గూడెం, చౌదరి గూడెం గ్రామాలలో ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను వివరించి తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో లక్ష్మిపతి గూడెం గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.





# నల్ల కోకలో రష్మిక సోయగం

మెగాస్టార్ చిరంజీవికి నచ్చే రంగు –బ్లాక్. ఈ రంగును పర్ఫెక్ట్ పార్టీ వేర్‌గా భావిస్తారు. ఇప్పుడు రష్మిక మందన నల్ల రంగు చీరలో తళుక్కున మెరిసింది
మెగాస్టార్ చిరంజీవికి నచ్చే రంగు –బ్లాక్. ఈ రంగును పర్ఫెక్ట్ పార్టీ వేర్‌గా భావిస్తారు. ఇప్పుడు రష్మిక మందన నల్ల రంగు చీరలో తళుక్కున మెరిసింది. నలుపు రంగు టాప్‌ని ధరించిన రష్మిక.. దానికి కాంబినేషన్ గా బ్లాక్ కలర్ శారీని ఎంపిక చేసుకుంది. రష్మిక షేర్ చేసిన ఈ తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. నల్ల చీరలో రష్మిక ఎంతో అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ఫ్యాన్స్ తన అందానికి దాసోహం అని కూడా కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు కెరీర్ పరంగా చూస్తే రష్మిక మందన్న నటించిన యానిమల్ త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇంతలోనే రణబీర్ కపూర్, రష్మిక మందన్న,సందీప్ రెడ్డి వంగా ఇటీవల నందమూరి బాలకృష్ణ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె టాక్ షోలో యానిమల్‌ను ప్రమోట్ చేశారు. టాక్ షోలో గుర్తుంచుకోవడానికి ఆరాధించడానికి చాలా సరదా క్షణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి రణబీర్ కపూర్ రష్మికపై సరదాగా మాట్లాడటం .. రణబీర్ నేరుగా విజయ్ దేవరకొండ పేరును ప్రస్తావించి రష్మికను ఆటపట్టించాడు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. రణ్‌బీర్ –విజయ్‌లలో ఎవరో ఒకరిని ఎంచుకోమని కోరడం ద్వారా రష్మిక చిక్కుల్లో పడింది. . నందమూరి బాలకృష్ణతో చాట్ షోలోకి స్వాగతించడంతో యానిమల్ టీమ్ పూర్తిగా వైబ్రెంట్ అండ్ ఫన్ మూడ్‌లో కనిపించింది. రణబీర్ కపూర్ యానిమల్ ట్రాక్‌లో కొన్ని స్టెప్పులు వేస్తూ కనిపించాడు. నందమూరి బాలకృష్ణ 2017 చిత్రం పైసా వసూల్ పాటకు డ్యాన్స్ చేసారు. అందరినీ విస్మయానికి గురిచేసే విధంగా, రణబీర్ కపూర్ తెలుగులో కూడా కొన్ని వాక్యాలు మాట్లాడాడు. అలాగే నందమూరి బాలకృష్ణ చిత్రం లెజెండ్ నుండి ఒక డైలాగ్ కూడా చెప్పాడు. ఆసక్తికరంగా విజయ్ దేవరకొండ కూడా రష్మిక మందన్నకు కాల్ చేసాడు. దీంతో ఈ వేదిక చిరునవ్వులతో నిండిపోయింది. అల్లు అర్జున్‌తో రష్మిక తదుపరి చిత్రం 'పుష్ప: ది రూల్' చిత్రీకరణ సమయంలోనే తాను యానిమల్ బృందం కథను ఊహించడానికి ప్రయత్నించానని రణబీర్ తెలిపారు. ఆ సమయంలోనే యానిమల్ స్టోరీని ఓకే చేసాడు. యానిమల్ లో రణబీర్ కపూర్, రష్మిక మందన్న, బాబీ డియోల్, అనిల్ కపూర్, త్రిప్తి డిమ్రీ తదితరులు నటించారు. ఈ చిత్రం గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సమస్యాత్మకమైన తండ్రీ కొడుకుల బంధం చుట్టూ తిరిగే యాక్షన్–థ్రిల్లర్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం 1డిసెంబర్ 2023 న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ , మలయాళం భాషలలో భారీగా విడుదల కానుంది. యానిమల్ బృందం ఇటీవల దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫాలో కూడా 60 సెకన్ల కట్‌ను ప్రదర్శించింది. రష్మిక మందన్న హిందీ చిత్రం రెయిన్‌బోలో, అల్లు అర్జున్ పుష్ప: ది రూల్‌లో కూడా కనిపిస్తుంది. తెలుగులో గర్ల్‌ఫ్రెండ్ అనే చిత్రంలోను కథానాయికగా నటించనుంది



# పవన్ హీరోయిన్ అప్పుడే అంత సంపాదించిందా?

టాలీవుడ్ తో పాటు కోలీవుడ్ లో ప్రస్తుతం ప్రియాంక అరుల్ మోహన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. స్టార్ హీరోలతో పాటు చిన్న హీరోలు, క్రేజీ దర్శకులు ఈమె తో వర్క్ చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్ లో ప్రస్తుతం ప్రియాంక అరుల్ మోహన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. స్టార్ హీరోలతో పాటు చిన్న హీరోలు, క్రేజీ దర్శకులు ఈమె తో వర్క్ చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు. పక్కింటి అమ్మాయిగా కనిపిస్తూనే ప్రత్యేకమైన ఆకర్షణ ఈ అమ్మడి సొంతం అంటూ ఇప్పటికే ఆమె నుంచి వచ్చిన సినిమాలను చూస్తే అర్థం అవుతోంది. హీరోయిన్ గా ప్రియాంక మోహన్ వచ్చిన ప్రతి ఆఫర్ కి ఓకే చెప్పడం లేదు. మంచి కథ మరియు కథనాలను ఎంపిక చేసుకుని మరీ సినిమాలను చేస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో సాహో సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమాలో ప్రియాంక మోహన్ నటిస్తున్న విషయం తెల్సిందే. అంతే కాకుండా పలు సినిమాల్లో నటిస్తోంది. ఇక ఈ అమ్మడు మొదటి నుంచి భారీగానే పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. కెరీర్ ఆరంభించి కొన్నాళ్లే అయినా కూడా ప్రియాంక అరుల్ మోహన్ దాదాపుగా పాతిక కోట్ల వరకు సంపాదించిందని కోలీవుడ్ వర్గాల సమాచారం. ఇటీవలే చెన్నై లో ఖరీదైన అపార్ట్‌మెంట్ లో ఫ్లాట్ కొనుగోలు చేసిందని కూడా వార్తలు వస్తున్నాయి. సినిమాలతో మాత్రమే కాకుండా సోషల్ మీడియా ద్వారా కూడా ప్రియాంక అరుల్ మోహన్ ఆదాయం దండిగా ఉందట. అందుకే తక్కువ సమయంలో ఇంత ఆదాయం దక్కింది అంటున్నారు ఇండస్ట్రీలో అడుగు పెట్టి కొన్నాళ్లు కూడా కాకుండానే ప్రియాంక చాలా తెలివిగా బాగానే వెనకేసుకుందని తమిళ్ మీడియా వర్గాల వారు కూడా మాట్లాడుకుంటున్నారు. ఈనెల 20న పుట్టిన రోజు జరుపుకున్న ప్రియాంక అరుల్ మోహన్ సన్నిహితులకు పార్టీ ఇచ్చిందని తెలుస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా వచ్చిన డాక్టర్ సినిమా తో మంచి గుర్తింపును దక్కించుకుని, నాని గ్యాంగ్ లీడర్ తో నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ఈ అమ్మడు ముందు ముందు మరింత మంది స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా మారవచ్చు అంటున్నారు



# బర్త్ డే స్పెషల్ హాట్ షో

టాలీవుడ్ లో ఆఫర్లు రాకున్నా కూడా హిందీ మరియు ఇతర భాషల్లో సినిమాలు చేసుకుంటూ ఇంకా కూడా లైమ్ లైట్ లో ఉంటూ వస్తోంది రామ్ చరణ్ తో పాటు చిరుత సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. మొదటి సినిమాలోని నటనతో మెప్పించిన ఈ అమ్మడు ఆ తర్వాత ఎపంకి చేసుకున్న సినిమాల విషయంలో తప్పు జరగడంతో టాలీవుడ్ నుంచి తక్కువ సమయంలోనే కనిపించకుండా పోయింది. టాలీవుడ్ లో ఆఫర్లు రాకున్నా కూడా హిందీ మరియు ఇతర భాషల్లో సినిమాలు చేసుకుంటూ ఇంకా కూడా లైమ్ లైట్ లో ఉంటూ వస్తోంది. ఇక సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా ఈమెను వార్తల్లో ఉంచుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు దక్కించుకున్న గుర్తింపు కంటే కూడా ఎక్కువగా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ కారణంగా దక్కించుకుంది అనడంలో సందేహం లేదు. తాజాగా తన బర్త్ డే సందర్భంగా నా పుట్టిన రోజు అంటూ ఇలా చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసి మరోసారి అభిమానులకు మరియు ఫాలోవర్స్ కి కన్నుల విందు చేసింది. థైస్ అందాలను చూపిస్తూ, క్లీ వేజ్ షో తో చేసిన ఈ అమ్మడి అందాల జాతరకి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ అందాల కారణంగా ఇంకా కూడా ఆఫర్లు దక్కించుకుంటూ ఉందంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు ఇలాంటి హాట్ ఫోటోల కారణంగా తెలుగు లో కూడా రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదు



# అందానికే అందం అనేలా.. సామ్ హొయలు

బజార్ అనే మ్యాగజైన్ కవర్ పేజీ కోసం రీసెంట్ గా తన బోల్డ్ నెస్ ని పరిచయం చేసిన సమంత ఈసారి ఎంతో అందంగా వైట్ కలర్ డ్రెస్ లో మురిపించింది టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో రచ్చ చేస్తోంది. రీసెంట్ గా ఓ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం సమంత బోల్డ్ ఫోటోషూట్ సోషల్ మీడియాలో ఎంతటి హాట్ టాపిక్ అయిందో తెలిసిందే. %ూాఒజవతీఱంవఎవత్% బజార్ అనే మ్యాగజైన్ కవర్ పేజీ కోసం రీసెంట్ గా తన బోల్డ్ నెస్ ని పరిచయం చేసిన సమంత ఈసారి ఎంతో అందంగా వైట్ కలర్ డ్రెస్ లో మురిపించింది. సమంతా లేటెస్ట్ పిక్ నెటిజన్స్ దృష్టిని మరింత ఆకర్షించింది. ఈ ఫోటోలో తన సిజ్లింగ్ లుక్ తో మెస్మరైజ్ చేసింది. 36 ఏళ్ల సమంత లేటెస్ట్ పిక్ చూసిన నెటిజన్స్ ఆమె అందానికి దాసోహం అవుతున్నారు. ఇక వైరల్ అవుతున్న ఈ లేటెస్ట్ పిక్ లో సమంత వైట్ కలర్ ఫ్లోరల్ అవుట్ ఫిట్ ధరించగా బ్యాగ్రౌండ్ లో గ్రీన్ కలర్ పూల తోట కనిపిస్తోంది. ఆ పూల తోటలో సమంత మరింత అందంగా కనిపించింది. దీంతో నెట్టింట ఈ ఫోటో వైరల్ గా మారింది. ఇక సమంత పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, ఈ ఏడాది ప్రారంభంలో ఆమె మయోసైటీస్ అనే వ్యాధి మారిన పడింది. అందుకోసం ప్రత్యేకంగా ట్రీట్మెంట్ తీసుకుంది. ఈమధ్య కాస్త కోలుకుంది. అప్పటివరకు ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేసిన తర్వాత కొంత గ్యాప్ తీసుకోవాలని నిర్ణయించుకున్న సామ్ ఈమధ్య వెకేషన్ లో భాగంగా ప్రపంచంలో వివిధ ప్రదేశాలను సందర్శించింది. మరోవైపు వీలైనంత త్వరగా మళ్లీ సినిమాలకు రీ ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే సమంత ఇప్పటికే కొన్ని స్క్రిప్టులు వింటున్నట్లు సమాచారం. ఈ ఏడాదిలో సమంతకు సరైన హిట్ దక్కలేదు. ఆమె నటించిన 'యశోద' పరవాలేదు అనిపించింది. కానీ 'శాకుంతలం', 'ఖుషి' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం సమంత చేతిలో 'సిటాడెల్' వెబ్ సిరీస్ ఉంది. ఫ్యామిలీ మాన్ వెబ్ సిరీస్ ని తెరకెక్కించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్ ను డైరెక్ట్ చేస్తున్నారు. బాలీవుడ్ అగ్ర హీరో వరుణ్ ధవన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ వెబ్ సిరీస్ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో విడుదల కానుంది.

# రామ్ చరణ్ సరసన సారా టెండూల్కర్?





క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ముద్దుల తనయ సారా టెండూల్కర్ ఇటీవలి కాలంతో వార్తల్లో నిలుస్తోంది. యంగ్ స్టార్ క్రికెటర్ శుభ్ మన్ గిల్ తో ఆమె ప్రేమలో ఉందని... త్వరలోనే వీరు పెళ్లిపీటలు ఎక్కబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు సారాకు చెందిన మరో వార్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ సరసన సారా నటించబోతోందనేదే ఆ వార్త. వివరాల్లోకి వెళ్తే, రామ్ చరణ్ తో యంగ్ డైరెక్టర్ బుచ్చిబాబు సినిమాను తెరకెక్కించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లనుంది. మరోవైపు, ఈ సినిమాలో క్రేజీ కాంబినేషన్ ను సెట్ చేయాలని బుచ్చిబాబు భావిస్తున్నారట. చెర్రీ సరసన సారా టెండూల్కర్ ను నటింపజేసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారట. మరి, బుచ్చిబాబు ప్రయత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో వేచి చూడాలి.